# మనం
## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

గురువారం | 22 | జూన్ | 2023 | పేజీలు : 8




## జయశంకర్‌కు ఘన నివాళి



**ఖమ్మం, జూన్ 21(మనం బ్యూరో)** : ప్రొ. కె. జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఖమ్మం నగరం ధంసలాపురం సర్కిల్ లోని ఆయన విగ్రహానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నీళ్ల నిధులు నియామకాలు ప్రొ. జయశంకర్ కల అని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థి ఉద్యమ నాయకుడిగా, ప్రొఫెసర్ గా తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని గుర్తు చేశారు. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ, రాష్ట్రం ఎందుకు అవసరమో అవగాహన కల్పిస్తూ ఉద్యమాన్ని ఏకతాటిపైకి నడిపించిన ఉద్యమకారుడు జయశంకర్ సార్ అని మంత్రి అభివర్ణించారు. నాలుగు దశాబ్దాలు ఉద్యమాన్ని సజీవంగా ఉంచడంలో గొప్ప పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి, మందడపు లక్ష్మీ మనోహర్, మక్బుల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవిత పరమార్థం తెలుసుకునేందుకే ఆధ్యాత్మికత

**రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సర్వమత ప్రార్థనా మందిరాల్లో మంత్రి ప్రార్థనలు**









**ఖమ్మం, జూన్ 21(మనం బ్యూరో)** : మనిషి తనలోకి తాను పయనించడానికి, జీవిత పరమార్థం తెలుసుకోవడానికి ఆధ్మాత్మికతను మించిన మరో మార్గం లేదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా ఖమ్మం స్తంబాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో మంత్రి దంపతులు పువ్వాడ అజయ్ కుమార్, వసంత లక్ష్మి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం రోటరీ నగర్ లోని గుడ్ షెఫర్డ్ చర్చ్, తుమ్మలగడ్డలోని మజీద్- ఏ-అస్టాబల్ లో ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఆది నుండి అన్ని మతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, లౌకిక స్ఫూర్తిని ప్రదర్శిస్తున్నదని, 'భిన్నత్వంలో ఏకత్వమే' ఈ దేశానికి బలం అని నమ్మే ముఖ్యమంత్రి కేసీఆర్, ఆ దిశగా అన్ని మతాల భక్తి, ఆధ్యాత్మిక క్షేత్రాల పురోగతికి చేయూతనిస్తున్నారు. తద్వారా తెలంగాణ రాష్ట్రంలో 'గంగా జమునా తెహజీబ్ వర్ధిల్లుతున్నదన్నారు. భిన్న మతాల భక్తి, ఆధ్యాత్మిక రంగాల వైభవానికి తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్యాచరణ, వేదహిత-వేద పాఠశాల సాంప్రదాయ విద్యకు ఆదరణ, గౌరవం కరువవుతున్న నేపథ్యంలో తెలంగాణలోని వేద పాఠశాలలకు ఆలంబనగా రూ. 2 లక్షలు ఆర్థిక సహాయం అందించే పథకం ద్వారా అందిస్తున్నరన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దేవాలయాల నిర్వహణకు నెలకు రూ. 2,500 చొప్పున 1805 దేవాలయాలకు చెల్లించేవారని, కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 1840 దేవాలయాలకు ఈపథకాన్ని వర్తింపచేయడంతో మే 2023 నాటికి ఈ పథకం కింద లబ్ది పొందే దేవాలయాల సంఖ్య 3,645 కు చేరిందన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 75 లక్షలను మంజూరు చేసిందని, అపర కర్మ భవనం, మధిర పట్టణంలో బ్రాహ్మణ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 73 లక్షలు మంజూరు చేసిందని వివరించారు. దేశమే అబ్బుర పడే యాదాద్రి దేవాలయంను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆలోచనలకు ప్రతిరూపంగా వాస్తు శిల్పులు, స్థపతులు, ఆధ్యాత్మికతకు అద్దంపట్టేలా రాతి దేవాలయ నిర్మాణాన్ని చేశారని, వైష్ణవ సాంప్రదాయానుసారం పాంచరాత్ర ఆగమశాస్త్రోక్తంగా ద్రవిడ వాస్తుశైలికి జీవం పోసిన కాకతీయ, పల్లవ, హోయసాల, చాళుక్య శిల్పకళా నైపుణ్యాల మేళవింపుగా యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం రూపుదిద్దుకుందన్నారు. జిల్లాలో 2014 లో 115 దేవాలయాల్లో ధూప, దీప నైవేద్య పథకం అమలులో ఉండగా, నేడు 238 దేవాలయాల్లో అమలవుతుందన్నారు. క్రొత్తగా మరో 67 దేవాలయాలకు ఈ పథకం మంజూరు కాగా, అట్టి ఉత్తర్వులు సంబంధిత అర్చకులకు అందజేశారు. స్తంభాద్రి ఆలయ 2లో..

# రాష్ట్రంలో వెల్లివిరుస్తున్న ఆధ్యాత్మికత శోభ

**– కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 21 (మనంప్రతినిధి)** : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలకలో భాగంగా కొత్తగూడెం గణేష్ టెంపుల్ లో ఆధ్యాత్మిక దినోత్సవంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, లక్ష్మీ గణపతి హోమంలో పాల్గొని, పూజలు చేసి, స్వామివారి దీవెనలు తీసుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలు, కులాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సమ న్యాయం చేస్తున్నారని ఎమ్మెల్యే వనమా అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, గణేష్ టెంపుల్ చైర్మన్ తాటిపల్లి శంకర్ బాబు, ఇఓ సులోచన, కౌన్సిలర్ జయంతి మసూద్, పల్లపు లక్ష్మణ్, కో ఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, బిఆర్ఎస్ నాయకులు మసూద్, మాదా శ్రీరాములు, జి వెంకటేశ్వర్లు, 22వ వార్డు యాకూబ్, చల్లా భాస్కర్, డైరెక్టర్ జానీ, నాగేందర్, భోగ రవి, బండి రాజు గౌడ్, తొగర రాజశేఖర్, రామన్, అజయ్ నాయుడు మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# పొంగులేటితో రేవంత్‌రెడ్డి భేటీ

**కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానం**
**24న లేదా 25న నిర్ణయం**
**మూడింటిలో ఏదో ఒక స్థానం నుండి పోటీ చేస్తా**
**మీడియాతో పొంగులేటి**



**ఖమ్మం, జూన్ 21(మనం బ్యూరో)** : మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో టీపీసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాలంటూ ఆహ్వానించారు. కేసీఆర్ పాలనకు చరమగీతం పాడేందుకు అన్ని శక్తులూ ఏకం కావాల్సిన అవసరం ఆసన్నమైందంటూ రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుమారు రెండు గంటల పాటు పొంగులేటితో చర్చించారు. రేవంత్‌రెడ్డి వెంట భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు పలువురు సీనియర్ నేతలు ఉన్నారు. అనంతరం మీడియాతో పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏ పార్టీలో చేరాలో నిర్ణయం తీసుకున్నాం. పార్టీ వివరాలు, చేరికలపై మూడు నాలుగు రోజుల్లో మా నిర్ణయం ప్రకటిస్తామన్నారు. ఆలస్యం అవుతున్నందుకు క్షమించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు మా ఇంటికి వచ్చారు. మేం బీఆర్ఎస్ నుండి ఎందుకు బయటకి వచ్చామో అనేక వేదికలపై చెప్పాం. తెలంగాణ వస్తే మా బతుకులు మారుతాయని తెలంగాణ బిడ్డలు ఆశించారు. తెలంగాణ ప్రజల కలలు కలలుగానే మిగిలాయి.సుదీర్ఘంగా ఆలోచించిన తర్వాత నిర్ణయం తీసుకుంటాం అని చెప్పాం, 24న లేదా 25న మా నిర్ణయం ప్రకటిస్తామని పేర్కొన్నారు. జూలై మొదటిలో వారంలో చేరిక ఉంటుందని, ఢిల్లీలోనో, హైద్రాబాద్ లోనో చేరను, ఖమ్మం నడిబొడ్డులో పార్టీలో చేరుతాను.మూడు అసెంబ్లీ స్థానాలు అనుకుంటున్నాను. అందులో ఏదో ఒక నియోజకవర్గం నుండి పోటీచేస్తానని తెలిపారు.

## సదాశివునిపాలెం శివాలయంలో పూజలు

**సత్తుపల్లి టౌన్, జూన్ 21 ( మనం న్యూస్ ):**తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు లో భాగముగా బుధవారం సదాశివునిపాలెం గ్రామము శివాలయం లో కెసిఆర్ ప్రభుత్వం 3 వ సారి ప్రభుత్వం ను ఏర్పాటు చేయాలనీ, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య 4 వ సారి ఘన విజయం సాధించాలని, ముఖ్యం గా వర్షాలు సమృద్ధి గా పడి పంటలు బాగా పండాలని రైతులు సంతోషం గా ఉండాలని, కోరుతూ సదాశివునిపాలెం గ్రామ ప్రజలు, శివాలయంలో ప్రతేక పూజలు జరిపారు , చర్చి లో ప్రతేక ప్రార్థన చేసినారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ తుంబూరు సరస్వతి దామోదర్ రెడ్డి, ఉప సర్పంచ్ కాల్నేని వెంకటేశ్వరరావు, తుంబూరు ప్రతాప రెడ్డి , మందపాటి సాంబశివరెడ్డి, చీకటి సత్యనారాయణ, జంగం కృష్ణ, గ్రామదీపికలు, సరోజినీ, పద్మ, దాసరి పద్మ, ముసిపట్ల సాంబశివరావు, కోటమర్తి కృష్ణ, అనిపి వెంటేష్, చింతల కృష్ణ వేణి, నాగేంద్రం పాల్గొన్నారు.



## యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం

### జిల్లా గ్రామ గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యా చందన

**తిరుమలాయపాలెం జూన్.21. (మనం న్యూస్ ) :** యోగ ద్వారానే ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండొచ్చని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శిరీష పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామం లోని అమృత్ సరోవర్ క్రింద చేపట్టిన పెద్ద చెరువు దగ్గర యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యం మంచిగా ఉంటుందని తెలిపారు. యోగా టీచర్ నగేష్ ఆద్వర్యంలో కూలీలకు, విద్యార్థులకు, సిబ్బందికి యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో యం..పి.డి.ఓ జయరాం గారు, సుబ్లేడు పి.హెచ్.సి డాక్టర్. వసుందర , సి.యల్.ఆర్.సి గాలయ్య టి.ఏ శ్రీనివాస్ ఏ.పి.ఓ నరసింహారావు ఇ.సి వెంకటేష్ టి.ఏ లు, గ్రామ కార్యదర్శి నాగేశ్వరావు గ్రామ పంచాయతి సిబ్బంది విద్యార్దులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే జన్మదినం సందర్బంగా మొక్క నాటిన గ్రామీణ వైద్యులు

**వైరా, జూన్ 21(మనం న్యూస్ ) :** వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రాములు నాయక్ జన్మదినం, వివాహ వార్షికోత్సవం సందర్భంగా గ్రామీణ వైద్యులు విసనపల్లి కృష్ణ (రిపోర్టర్) దంపతులు మొక్కలు నాటారు. అలాగే ఎమ్మెల్యే రాములు నాయక్ తనయుడు తెలంగాణ రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్, షిప్రా శ్రీ వాత్సవల వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా వైరాలోని తన నివాసంలో మొక్కలు నాటానని, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నాట్లు తెలిపారు.



## బిజెపికి ఉడతనేని అప్పారావు రాజీనామా

**సత్తుపల్లి జూన్ 21(మనం న్యూస్)** :బి.జే.పి రాష్ట్ర అధికార ప్రతినిది ఉడతనేని అప్పరావు బారతీయ జనతా పార్టీలోని తన పదవికి,పార్టీకి రాజీనామ చేశారు. బుధవారం పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఉడతనేని తన అనుచరులతో కలిసి మూకుమ్మడిగా రాజీనామా చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ నిరంకుశ వైఖరి నిరసిస్తూ రాజీనామా చేసినట్లు తెలిపారు. త్వరలో తాను, తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిపారు.బిజేపికి రాజీనామా చేసిన వారిలో కిష్టారం సర్పంచ్ చెట్టుమాల రేణుక ఈశ్వర్, ఎంపీటీసీ ఇరపా కృష్ణారావు, చీకటి చిట్టెయ్య, పాలకుర్తి నగేష్, మిర్యాల నరేష్ ,మడివి మోహన్ రావు, తాటి కరుణాకర్ ,తాటి రామకృష్ణ, భోగి వీరస్వామి, నరసింహారావు, శ్రీనివాసరావు, జక్కం మురళి, కంచ పోగు రామకృష్ణ ,మొగిలి నగేష్, సుదర్శన్ ,పోడియం రంజిత్ తదితరులున్నారు....



## జీవిత పరమార్థం తెలుసుకునేందుకే ఆధ్యాత్మికత

(మొదటి పేజీ తరువాయి)

సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి ని రూ. 10 నుండి 15 కోట్లు మంజూరు కోరినట్లు ఆయన తెలిపారు. అధికారికంగా క్రిస్మస్ పండుగ..రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ ను రాష్ట్ర పండుగగా గుర్తించి, ప్రతీ ఏటా రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నదని, క్రిస్మస్ విందులు ఏర్పాటు చేస్తున్నదని కలెక్టర్ తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోని చర్చిలలో ఒక్కో చర్చికి రూ. 2 లక్షల చొప్పున కేటాయించి క్రిస్మస్ విందులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం ప్రతి ఏడాది పేద క్రైస్తవులకు కొత్త బట్టలను పంపిణీ చేస్తు 2022 క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2.85 లక్షల మందికి క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. క్రిస్టియన్ ఆత్మగౌరవ భవనం నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకోకాపేట్ లో 2 ఎకరాల విస్తీర్ణంలో రూ.10 కోట్లతో క్రిస్టియన్ భవన్ ను తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్నదని, దీంతో పాటు చర్చీలు, గ్రేవ్ యార్డుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం నిధులు సమకూరుస్తున్నదన్నారు. చర్చిల నిర్మాణాలకు అనుమతులు సులభతరం, పునరుద్ధరణకు చర్యలుచర్చిల నిర్మాణ అనుమతులను ప్రభుత్వం సులభతరం చేసి, తెలంగాణ ఏర్పాటుకు ముందు చర్చిల నిర్మాణానికి కఠిన నిబంధనలుండేవని కానీ తెలంగాణ ఏర్పాటయ్యాక మిగతా ప్రార్థనా స్థలాల నిర్మాణానికి ఇచ్చినట్టే, ప్రభుత్వం స్థానిక సంస్థల అనుమతితోనే చర్చిలను నిర్మించుకునే వెసులుబాటు కల్పించిందన్నారు.అధికారికంగా రంజాన్ వేడుకలు.. తోఫాలు..రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రంజాన్ పండుగ నిర్వహణగంగా జమున తెహజీబ్ కు ప్రతిరూపంగా నిలిచిన తెలంగాణ సంస్కృతి, సామాజిక స్వరూపాన్ని మరింత ద్విగుణీకృతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, మొహర్రమ్, పీర్ల పండుగ తెలంగాణ సంస్కృతిలో భాగమైపోయిందన్నారు. అనేక దర్గాలకు హిందువులు సైతం వెళ్తారని, దేశంలో మైనారిటీలుగా గుర్తింపు పొందిన ముస్లింలకు భరోసానిస్తూ వారి సాంప్రదాయాలను, విశ్వాసాలను గౌరవిస్తూ రంజాన్ పండుగను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదన్నారు. అదే విధంగా 2015 నుండి ప్రతీ ఏటా రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రతి నియోజకవర్గ కేంద్రాల్లో దావత్-ఇ-ఇఫ్తార్ కార్యక్రమాన్ని, 2017 నుండి పేద ముస్లింలకు గిఫ్ట్ ప్యాకెట్ల రూపంలో బట్టల పంపిణీ కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్నదన్నారు. షాదీ ముబారక్ పథకంరాష్ట్ర ప్రభుత్వం పేద ముస్లిం మైనార్టీ ఆడ పిల్లల వివాహానికి ఆర్థిక సహాయాన్ని అందించే సదుద్దేశంతో 2014 అక్టోబర్ 2 నుండి షాదీ ముబారక్ అనే ప్రయోజనాత్మకమైన పథకాన్ని ప్రారంభించి, ఈ పథకం కింద షాదీ సమయంలో వధువుకు రూ. 1,00,116 లను ప్రభుత్వం ఆర్థిక సహాయంగా అందిస్తున్నదని, గడిచిన 9 ఏళ్ళలో 2,55,518 మంది పెళ్లిళ్లకు 2,130.95 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందని చెప్పారు. ముస్లిం అనాథల కోసం తెలంగాణ ప్రభుత్వం హైదరాబాదులో 39 కోట్లతో అనీస్ ఉల్ ఘుర్ నిర్మిస్తున్నారని, ఆయా పనులు చివరి దశలో ఉన్నాయని పేర్కొన్నారు. ముస్లింల ప్రార్థనా స్థలాలు అయిన మసీదులు, మదర్సాల్లో ఉండే ఇమామ్, మౌజమ్ లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా రూ. 5,000 ల గౌరవ వేతనాన్ని అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 10 వేల మందికి ఈ గౌరవ వేతనాన్ని అందిస్తూ సమాజంలో వారికి గౌరవప్రదమైన హోదాను, గౌరవాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పించిందన్నారు. హజ్ యాత్రికుల సంక్షేమం కోసం కమిటీ ఏర్పాటుహజ్ యాత్రికులకు ప్రయాణ ఏర్పాట్లు, యోగక్షేమాలను చూసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించిందని, మక్కా, మదీనాలకు హజ్ యాత్రను నిర్వహించే నిమిత్తం రాష్ట్ర హజ్ కమిటీకి ప్రభుత్వం రూ.3 కోట్ల గ్రాంటును ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, గత 20 రోజులుగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. రోజు ఒక విభాగంలో గత 9 సంవత్సరాల్లో సాధించిన విజయాలు, అభివృద్ధి ని ప్రజలకు వివరిస్తూ, ఇదే ఒరవడిని కొనసాగించి ఇంకా అభివృద్ధి చెందేలా పునరంకింతం అయ్యేలా చైతన్యం కావాలని అన్నారు. రాష్ట్ర ప్రజల మంచి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా మైనార్టీ అధికారి మెహమూద్, కార్పొరేటర్లు పగడాల శ్రీవిద్య, బుర్రి వెంకట్ కుమార్, దండా జ్యోతి రెడ్డి, దాదే అమృతమ్మ సతీష్, మదురి ప్రసాద్, మక్బూల్, ఆలయ చైర్మన్ గోలి వెంకటేశ్వర్లు (చిన్నా), పాస్టర్ లు రెవ.జాన్ కాంతారావు, రెవ. బి. సత్యపాల్, జోజి, ఖమర్, షౌకత్ అలీ, మెహబూబ్ అలీ, ముఫ్తీ ఖలీక్, తాజ్ఉద్దీన్ ఎండీ గాయాజ్, షంశుద్దిన్, టిప్పు సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ యువతకు సివిల్స్ లో ఉచిత శిక్షణ

### - మైనార్టీ జిల్లా అధ్యక్షుడు యాకూబ్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 21 (మనం ప్రతినిధి) :** 2023-2024 సివిల్ సర్వీస్ పరీక్షలు రాసే మైనారిటీ వర్గాలకు చెందిన అభ్యర్థులకు, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారు ప్రిలిమ్స్ మరియు మెయిన్స్ కు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా బుధవారంవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత శిక్షణ పొందేందుకు గాను అభ్యర్థులు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై , కుటుంబ వార్షిక ఆదాయం 2 లక్షల లోపు కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ వివరాలను డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు .సిఇటి.సిజిజి.జిఒవి.ఐఎన్ నందు ఈ నెల 26 వ తేదీ నుండి జులై 13 వ తేదీ లోపు తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ ఉచిత శిక్షణ పొందేందుకు గాను, జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో జులై 23న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తారని ఈ టెస్టులో మెరిట్ సాధించిన అభ్యర్థులకు హైదరాబాద్ నందు ఉచిత శిక్షణ తో పాటు వసతి,భోజన సౌకర్యాలను కల్పిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లింలు, క్రిస్టియన్, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర సమాచారం కోసం 8520860785 గల నెంబర్ ను సంప్రదించాలని అన్నారు.

## దశాబ్ది ఉత్సవాల్లో ప్రజాధనం దుర్వినియోగం : ఎమ్మెల్యే వీరయ్య

**భద్రాచలం, జూన్ 21( మనం న్యూస్ ) :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ,దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ ప్రజానీకాన్ని మరోసారి మోసం చేస్తున్న ఈ బి.ఆర్.ఎస్ ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు నేడు అన్ని నియోజక వర్గ కేంద్రాలలో 'దశాబ్ది దగా' పేరుతో కేసీఆర్ దిష్టి బొమ్మ ను రావణ సురుడిలాగా తయారు చేసి,పది తలలు ఏర్పాటు చేసి,తలలకు ప్రభుత్వ వైఫల్యాలను రాసి భారీ ప్రదర్శన తీసి దగ్ధం చెయ్యాలి.అనంతరం కలెక్టర్ కు గాని,ఆర్.డి. ఓకు గాని, ఎమ్మార్వో కు గాని వినతి పత్రాలు అందించాలి.ఈ కార్యక్రమాలు చాలా పెద్దఎత్తున చేపట్టాలి. ఆయా పథకాల బాధిత ప్రజలు ఆ నిరసన ప్రదర్శనలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలి. నియోజకవర్గంలోని నాయకులంతా ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషి చేయాలి అని కేడర్ ని ఆదేశించారు.



## రామాలయంలో ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం

**భద్రాచలం, జూన్ 21( మనం న్యూస్):** తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చివరి రోజు గురువారం భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం జిల్లా స్థాయి ఆధ్యాత్మిక వేడుకలకు వేదిక అయ్యింది. ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రచార రథంతో మేళ తాళాలు, మంగళ వాయుధ్యాలు, విచిత్ర వేషధారులతో గ్రామ ప్రదక్షిణ నిర్వహించారు. సాయంత్రం వైకుంఠ ద్వారం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



## అయినాల జ్ఞానంబకు ఘన నివాళి



**తల్లాడ, జూన్ 21,( మనం న్యూస్)**:తల్లాడ మండలం లోని మల్లవరం గ్రామానికి చెందిన సిపిఎం మండల కార్యదర్శి అయినల రామాలింగేశ్వరరావు మాతృ మూర్తి జ్ఞానంబ బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా నాయకులు ఇతర కార్యవర్గ సభ్యులు ఆమె మాతృదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతినీ వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలోరైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాగంటి రమేష్, మహిళ సంఘం జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాంబాబు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య వీరభద్రం ,సిఐటియు జిల్లా నాయకులు మాచర్లగోపాలరావు, జిల్లా నాయకులు కోటేశ్వరరావు, తోట నాగేశ్వరరావు, రైతు సంఘం కార్యదర్శి తల్లాడ సత్యనారాయణ రెడ్డి, మహిళా సంఘం జిల్లా ఫకీర్ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు తమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ జిల్లా కమిటీ తాత భాస్కరరావు చల్ల నాగేశ్వరరావు, పులి కృష్ణయ్య, సాయిని ప్రకాష్ రావు, పులి వెంకట నరసమ్మ, మస్తాన్ మేడి బిక్షం, రజక సంఘం రాష్ట్ర నాయకులు ఎస్ వి రాఘవులు, జాజిరి శ్రీనివాస్, పాల్గొన్నారు

## లైబ్రరీ ఏర్పాటుకు స్థల పరిశీలన



**కారేపల్లి రూరల్, జూన్21(మనం న్యూస్)** ;కారేపల్లి క్రాస్ రోడ్ లోని పాఠశాలలో త్వరలో లైబ్రరీ ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని క్రాస్ రోడ్ లో గల పాఠశాలలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, స్థానిక పెద్దలతో కలిసి పాఠశాల పరిసరాలను లైబ్రరీ ఏర్పాటుకు చేపట్టవలసిన పనులను, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు రెండు లక్షల రూపాయలతో నూతన లైబ్రరీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఆ పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఐటిడిఏ పిఓ కినిధులు విడుదల చేయాలని ప్రతిపాదనలు పంపనున్నట్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని మాణిక్యారం, చీమలపాడు గ్రామాలలో కూడా లైబ్రరీలను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు షేక్ మీరా, బాశం కృష్ణమూర్తి, పురం నారాయణ, పుచ్చకాయల శ్రీనివాసరావు, కాంచాని పెద్ద వెంకన్న, సిద్ధంశెట్టి వెంకటరామయ్య, రవీందర్ రెడ్డి, షేక్ సైదులు, షేక్ మదార్, నందిగామ నాగాచారి, కాంసాని చిన్న వెంకన్న, గ్రామ కార్యదర్శి బి రాకేష్, ఉపాధ్యాయులు రమేష్, నోబుల్,పంచాయతీ సిబ్బంది షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలు



**ఎర్రుపాలెం, జూన్ 21 (మనం న్యూస్ )**:తెలంగాణ రాష్ట్రం అవతరించి తొమ్మిది వసంతాలు పూర్తిచేసుకుని దశాబ్ది ఉత్సవాలను నిర్వహించుకుంటున్న తరుణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక దినోత్సవమును పురస్కరించుకొని ఎర్రుపాలెం మండలం,జమలాపురం గ్రామం నందుగల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఉప్పల శ్రీనివాస్ శర్మ ప్రధానార్చకులు ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులచే, దేవాలయాలంకరణ, ఉదయం 5 గంటల నుండి స్వామివారికి సర్వాంగాభిషేకం, విశేష పూజలు, వేద పారాయణం, తదుపరి చండీ హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు ఉచిత ప్రసాదము, అన్న ప్రసాదము వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఉప్పల శ్రీరామచంద్రమూర్తి , పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్ అర్చకులు,సిబ్బంది, జమలాపురం గ్రామస్తులు, పాల్గొన్నారు.

## సిఐ మురళికి ఘన సన్మానం



**మధిర, జూన్21(మనం న్యూస్)**:మధిర ప్రజలకు విశిష్ట సేవలను అందిస్తూ మధిర ప్రజల కోసం, పోలీస్ స్టేషన్లో అభివృద్ధి కోసం ఏ పోలీస్ అధికారి చేయనటువంటి కార్యక్రమాల నిర్వహణలో భాగంగా మధిర ప్రజల మనసుల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయే టౌన్ పోలీస్ స్టేషన్ మరమ్మత్తులు,సిఐ ఆఫీస్, మధిర రూరల్ పోలీస్ స్టేషన్ నిర్మాణాలు చేపట్టి సి పి విష్ణు ఎస్ వారియర్ , జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చేస్తున్న బుధవారం ప్రారంభించారు. సందర్భాన్ని పురస్కరించుకొని ఖాజీపురం రూరల్ పోలీస్ స్టేషన్ నందు సీఐ మురళి ని ఖమ్మం సిపి విష్ణు ఎస్ వారియర్ సమక్షంలో మధిర మీడియా మిత్రులు ఘనంగా సన్మానించి అభినందనలు

# ప్రజల కోసం జీవితం అంకితం చేసిన వ్యక్తి రాములు నాయక్

### --ఘనంగా వివాహ, పుట్టినరోజు వేడుకలు



**కారేపల్లి, జూన్ 21 (మనం న్యూస్) :** ప్రజల కోసం జీవితం అంకితం చేసిన వ్యక్తి రాములు నాయక్ అని సింగరేణి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు పెద్ద బోయిన ఉమాశంకర్ అన్నారు. వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవ సందర్భంగా బుధవారం కారేపల్లి లోని మండల పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాశంకర్ మాట్లాడుతూ 35 సంవత్సరాలకు పైగా పోలీసు వృత్తిలో ప్రజలకు సేవ చేసిన రాములు నాయక్ పదవి విరమణ తర్వాత సైతం ప్రజలకు సేవ చేయాలనే తపన తగ్గకపోవడంతో ఎమ్మెల్యేగా ప్రజల ముందుకు వచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ఇప్పటివరకు ఎటువంటి మచ్చ లేకుండా ప్రజల అభివృద్ధి, వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ఏడు పదుల వయసులో సైతం నిరంతరం గ్రామాలలో తిరుగుతూ ప్రజలకు తమ జీవితాన్ని అంకితం చేశారన్నారు. రాములు నాయక్ తో పాటు కుటుంబం సైతం ప్రజాసేవలోనే వివిధ హోదాలలో ప్రభుత్వ ఉద్యోగాలలో సేవలందిస్తున్నారన్నారు. వైరా నియోజకవర్గ ప్రజలందరూ మరొకసారి రాముల నాయక్ ను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, మండల రైతు బంధు కన్వీనర్ ఈశాల నాగేశ్వరరావు, సర్పంచ్ లు మాలోత్ కిషోర్, బాణోత్ కుమార్, గుగులోత్ పద్మ మంగ్యా, కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు తోటకూరి పిచ్చయ్య, అజ్మీర వీరన్న, తోటకూరి రాంబాబు, అడపా పుల్లారావు, సాయిని తిరుపతయ్య, బాణోత్ సక్రు, మహిళ నాయకురాలు బాణోత్ పద్మావతి, పప్పుల నిర్మల, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్, సొసైటీ డైరెక్టర్ మర్శకట్ల రోశయ్య, భూక్యా రాంకిషోర్ నాయక్, షేక్ గౌస్ పాషా, బాణోత్ కోటి, గుగులోత్ హారు, జాల సాంబ, బాణోత్ వీరన్న(చక్రం), అదేర్ల రామారావు, షేక్ మునీర్ పటేల్, షేక్ షంషుద్దీన్, షేక్ యాకుబ్ పాషా, షేక్ షఫీ, షేక్ అజ్మత్, అంగోత్ మత్రు, తొగరు శ్రీనుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రాములు నాయక్ జన్మదిన వేడుకలు

### – రక్తదానం చేసిన బిఆర్ఎస్ నాయకులు



**ఏన్కూరు, జూన్ 21(మనం న్యూస్):** వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదిన పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తలసేమియా బాధితులకు అండగా రక్తదాన ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు దేవుడి దయతో ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, రైతుబంధు అధ్యక్షులు మేడ ధర్మారావు, భూక్య చందులాల్, నాయక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య లాలు నాయక్, భూక్య బాలాజీ, బానోత్ శ్రీకాంత్, కట్ట సత్యనారాయణ, సీతారాములు, ఈవూరి సైదులు, యూత్ అధ్యక్షుడు బాజీ, మైనార్టీ అధ్యక్షుడు షేక్ చాంద్ పాషా, భూక్య ధర్మ రాచబంటి వీరభద్రం, మద్దెల పాపారావు, తంబళ్ల సెబాస్టిన్, కడియాల సుధాకర్, శివకృష్ణ,కాకాటి దావీదు, బట్టు హనుమంతరెడ్డి, దుంపల వినోద్, ఇంజం దేవదాసు, ఇసనపల్లి నాగేశ్వరరావు, ఎల్లమద్ది జనార్ధన్, జాటో ఉపేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గో రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి



**కారేపల్లి రూరల్, జూన్21(మనం న్యూస్)** ;హిందువుల దైవంగా కొలుస్తున్న గోవుల సంరక్షణ కోసం ఏర్పాటుచేసిన గో రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం సింగరేణి తహసీల్దార్ తూమాటి శ్రీనివాస్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రచార ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు జంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనంతారం తండాలో గోరక్షణ చట్టాన్ని కఠినంతారం చేయాలని ప్రచారం నిర్వహించే గోడపత్రికలను ఆవిష్కరించామన్నారు. చట్టాలపై అవగాహన సరిగా లేక గోవులపై దాడులు జరుగుతున్నా చూస్తూ ఉండాల్సిన పరిస్థితి నెలకొందని చట్టాలను విస్తృతంగా ప్రచారం కల్పించి గోవులను సంరక్షించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. గోవు యొక్క ప్రాముఖ్యత తెలిసిన ప్రపంచ దేశాలు పూజిస్తున్నాయని సనాతన సాంప్రదాయంలో భాగమైన గోపూజను నేటి సమాజం మరిచిపోతోందని ఇది ధర్మానికి ఎంత మాత్రం సరైనది కాదన్నారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సంఘటన మంత్రి సిహెచ్ వెంకటేశ్వర్లు, కామేపల్లి మండల ధర్మ రక్షక్ బండి నాగేశ్వరరావు, కారేపల్లి విశ్వహిందూ పరిషత్ సభ్యులు, మండల పురోహిత సంఘం అధ్యక్షుడు గుండు రామచంద్రమూర్తి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హస్తం దళిత గిరిజన, బడుగు బలహీన వర్గాల నేస్తం

### రఘునాథపాలెం హాత్ సే హాత్ జోడో లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి

**తిరుమలాయపాలెం, జూన్ 21 (మనం న్యూస్) :** ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారి మరియు కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీమతి రేణుకా చౌదరి ఆదేశాలతో రాహుల్ గాంధీ గారి భారత్ జోడో యాత్ర సందేశాన్ని, మోడీ, కెసిఆర్ ల మోసపూరీత హామీలను ప్రజలకు వివరిస్తూ పాలేరు నియోజకవర్గం లో శ్రీమతి రామసహాయం మాధవీ రెడ్డి నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో కార్యక్రమం 98 వ రోజుకు చేరింది ఇప్పటి వరకు పాలేరు నియోజకవర్గం లోని 98 గ్రామాలలో పూర్తి అయింది, ఇందులో భాగం గా తిరమలాయపాలెం మండలం రఘూనాథపాలెం లో ఉపాధి హామీ కూలీలను వారు పనిచేస్తున్న క్షేత్ర లో కలిసి 60 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఎలా ముందుకు తీసుకు వెళ్లిందో, ఎన్ని సంక్షేమ పథకాలను చేసిందో, మోడీ కెసిఆర్ లు అధికారం లోకి వచ్చాక బూటకపు హామీలతో మోసం చేసిందో వివరించారు,2024 లో కేంద్రంలో, రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుందని, అధికారం లోకి వచ్చిన వెంటనే పేదవాడి సొంత ఇంటి కలను నిజం చెయ్యటానికి అర్హులు అయిన ప్రతి కుటుంబానికి 5లక్షలు మంజూరు చేస్తామని, రైతులకు ఏక కాలం లో 2 లక్షలు ఋణ మాఫీ చేస్తామని,500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని అన్నారు, కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అన్నివర్గాల ప్రజలకు అండగా ఉంటుందని, కాంగ్రెస్ హస్తం పేద ప్రజల నేస్తమని మరోసారి మోడీ, కెసిఆర్ ల బూటకపు హామీలను నమ్మి మోసపోకుండా కాంగ్రెస్ పార్టీ కీ ఓటు వేసి రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చేసి దేశాన్ని కాపాడుకుందాము అన్నారు, ఈ కార్యక్రమం లో జిల్లా ఓబి సెల్ ఉపాధ్యక్షుడు నీరుడు లాజర్, మండల కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ వీరన్న, మధార్, కూసుమంచి మండల ఎస్సి సెల్ నాయకుడు ఊళ్ళోజు తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు



# బదిలీ పై వెళ్తున్న సింగరేణి జిఎం జక్కం రమేష్‌కు సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 21 (మనంప్రతినిధి):** కొత్తగూడెం ఏరియా జిఎం గా విధులు నిర్వహిస్తున్న జక్కం రమేష్ బదిలీ పై కార్పొరేట్ జిఎం సిపిపి గా వెలుతున్న సందర్భంగా బుధవారం నాడు రుద్రంపూర్ ఆర్సిహెచ్పి నందు జక్కం రమేష్ కు ఆర్సిహెచ్పి నందునందు పని చేసే అధికారులు, ఉద్యోగులు, అన్ని యూనియన్ల నాయకులు మరియు కాంట్రాక్టు ఉద్యోగులు పూల మాలలతో, శాలువాలు మరియు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్ కొత్తగూడెం ఏరియా జిఎం గా భాద్యతలు స్వీకరించిన కొద్ది సమయంలోనే కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి మరియు రవాణా లక్ష్యం సాధించటం లో కొత్తగూడెం ఏరియా ఉద్యోగులను ముందు ఉండి నడిపించిన జిఎం జక్కం రమేష్ గురించి మరియు కొత్తగూడెం ఏరియా కు చేసిన సేవలను కొనియాడారు. అదే విధంగా కొత్తగూడెం ఏరియాలో నూతన జిఎం కార్యాలయం మరియు కార్మికుల మరియు అధికారులకు నిర్మించే క్వార్టర్స్ మొదలుపెట్టడంలో, సత్తుపల్లి నందు జిఎం క్యాంప్ కార్యాలయం ఏర్పాటు మరియు కమ్యూనిటి హాల్స్ కు ఏసి సదుపాయం కల్పించటంలో ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు.అనంతరం జనవరి నెలలో అత్యధికంగా బొగ్గు రవాణా చేసిన సంధర్భముగా ఆర్సిహెచ్పి నందు పని చేసే ఉద్యోగులకు



ప్రోత్సాహక బహుమతులను మరియు ఆర్సిహెచ్పి నందు పని చేసే కాంట్రాక్టు కార్మికులకు మిఠాయి ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్ తో పాటు, టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఏజిఎం పర్సనల్ పి.సామ్యూల్ సుధాకర్, డిజిఎం(ఈఅండ్ఎం) వి.వెంకటేశ్వర్లు, పివికే-5 గని మేనేజర్ మరియు కొత్తగూడెం ఏరియా సిఎంఓఏఐ ప్రెసిడెంట్ పాలడుగు శ్రీనివాస్, క్వాలిటీ మేనేజర్ మదన్ మోహన్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ డి.రమణా రెడ్డి, డివై.ఎస్ఈ అజ్మీర శ్రీనివాస్, జే.లింగా, పిట్ సెక్రటరీలు ఎస్కే.గౌస్, గట్టయ్య, కుమార స్వామి, బిక్షపతి, పూర్ణచందర్ అధికారులు, ఉద్యోగులు, మరియు కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.



# వాకింగ్ స్టార్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా డే

**దమ్మపేట, జూన్ 21(మనం న్యూస్) :** దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో వాకింగ్ స్టార్స్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా డే నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్య అధికారి మన్యం రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతిరోజు యోగ చేయాలని అలాగే యోగా చేయటం వల్ల కలిగే లాభాలను ఆయన వివరించడం జరిగింది. అలాగే ప్రతిరోజు ప్రతి మనిషి తప్పనిసరిగా వాకింగ్ సూర్య నమస్కారాలు యోగ తప్పనిసరిగా చేయాలని తద్వారా మనిషి ఆరోగ్యంగా జీవిస్తారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కేవీ సత్యనారాయణ నలగళ్ళ సత్యనారాయణ యార్లగడ్డ ఈశ్వర్ ఆరేపల్లి సుబ్బు సత్తి గట్ల శ్రీనివాసరావు షో రూమ్ మోహన్ న్యూ బాలాజీ సాయి రిటైర్ టీచర్ సదాశివరావు తదితరులు పాల్గొన్నారు



# మెరిటోరియస్ టీచర్ అవార్డ్ ఎంపికైన నరేందర్ రెడ్డి

**భద్రాచలం, జూన్ 21( మనం న్యూస్ ):** భద్రాచలం డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్. నరేందర్ రెడ్డికి జిల్లా స్థాయి మెరిటోరియస్ టీచర్ అవార్డ్ ప్రధానం 'తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ' తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ' లో భాగంగా జూన్ 20, 2023 న విద్యా దినోత్సవం ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం కు చెందిన సూదిరెడ్డి నరేందర్ రెడ్డి , అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ ' జిల్లా స్థాయి మెరిటోరియస్ టీచర్ అవార్డ్' కు ఎంపిక అయ్యారు. జిల్లా కలెక్టర్ దుర్శెట్టి అనుదీప్,ప్రభుత్వ చీఫ్ విప్ రేగ కాంతారావు , కొత్తగూడం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అవార్డ్ తీసుకొని సన్మానం పొందారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఐడి కళాశాల ప్రిన్సిపాల్ హవిల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భద్రాచలం ప్రిన్సిపాల్ డి.భద్రయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ లు డి.వీరన్న, వి.కామేశ్వర రావు, శ్యామ్, అభినందించారు.

# ఘనంగా యోగా డే కార్యక్రమాలు

**మధిర,జూన్21(మనం న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున అయిష్మాన్ భారత్ హెల్త్ వెల్ నెస్ సెంటర్స్ ద్వారా పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా పృథ్వి మరియు పారా మెడికల్ బృందం ఆధ్వర్యంలో మండలంలో పలు హెల్త్ సెంటర్ల వద్ద స్కూల్స్ , ఐసీడీఎస్ సెంటర్లో ప్రజలకూ



ప్రపంచ యోగా డే సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి లో ప్రముఖ యోగా గురువు పాత్రికేయులు నాళ్ళ శ్రీనివాసరావు ఆరోగ్య సిబ్బందికి వచ్చిన పేషెంట్ లకు యోగాసనాలు గురించి ఆరోగ్య రక్షణ గురించి సంపూర్ణముగా వివరించారు. అనంతరం పిహెచ్సి సిబ్బందిచే యోగా గురువును సత్కరించారు. పిహెచ్సి పరిధిలో ఖమ్మాపాడు, దెందుకూరు, మహాదేవపురం, మడుపల్లి, మధిర -1, మధిర-2 హెల్త్ సబ్ సెంటర్ లో యోగా డే ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఐసీడీస్ ఐకేపీ అంగన్వాడీ మెప్మా జిపి సిబ్బంది పాల్గొన్నారు.

# రెండో విడత గొర్రెలను వెంటనే పంపిణీ చేయాలి

### పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు డిమాండ్

**తిరుమలాయపాలెం, జూన్ 21 (మనం న్యూస్) :** యాదవులకు పంపిణీ చేస్తామన్న రెండో విడత గొర్రెలను వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని రాష్ట్ర పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు మొదటి విడతలో యాదవులకు గొర్రెలు ఇస్తామని చెప్పి గత 4 సంవత్సరాల క్రితం ప్రభుత్వ డిపాజిట్ కట్టించుకొని కొంతమందికి గొర్రెలు పంపిణీ చేసి కొంతమందికి గొర్రెలు ఇవ్వలేదు మొదటి విడతగా గొర్రెలు ఇవ్వని వారికి న్యాయం చేయాలి రెండో విడతగా పాలేరు నియోజకవర్గం లో వందలాది



యాదవులు ప్రతి ఒక్క లబ్ధిదారుడు గొర్రెల కోసం 43750 ప్రభుత్వానికి ఆయా బ్యాంకుల్లో డిపాజిట్ వేసినప్పటికీ సంవత్సర కాలంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిలిపివేయడం వలన డిడి కట్టిన వారు ఆశతో ఎదురు చూస్తున్నారు ప్రభుత్వం మాట దాటవేస్తు వస్తుంది ఇప్పటికైనా గొర్రెల లబ్ధిదారులకు డిడి కట్టిన ప్రతి ఒక్కరికి గొర్రెల పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# రైతాంగ సమస్యలన్నీ పరిష్కరించాలి

**దమ్మపేట, జూన్ 21(మనం న్యూస్):** ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో దమ్మపేట మండల డిప్యూటీ తహశీల్దార్ కు




వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం పాల్వంచ డివిజన్ అధ్యక్షులు వగెల ప్రసాద్ మాట్లాడుతూ రైతుబంధు తో పాటు సాగుకు అవసరమైన అన్ని రకాల వ్యవసాయ ఉపకరణాలను అందించాలని ఆయన కోరారు. పంట రుణాలను పూర్తిగా రద్దుచేసి కొత్త రుణాలను అందజేయాలని డిమాండ్ చేశారు. ఎరువులు , పురుగు మందులు, విత్తనాలను ఉచితంగా అందించాలని కోరారు. కౌలు రైతులకు సబ్సిడీలను అందించాలని కోరారు. పోడు సాగు చేసుకుంటున్న పేదలందరికీ హక్కు పత్రాలు ఇచ్చి రైతుబంధును అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎస్ మండల కార్యదర్శి కుంజ కాంతారావు నాయకులు పూజలు సంజీవరావు కురసం వీరాస్వామి కుంజా వీరరాఘవయ్య కారం నీలయ్య కారం మహేష్ కారం లక్ష్మడు రాముడు రాజమ్మ సాయమ్మ కవిత మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం వ్యాపారుల అక్రమాలను, బెల్ట్ షాపులను నియంత్రించాలి

**భద్రాచలం,జూన్ 21(మనం న్యూస్):** పట్టణంలో మద్యం వ్యాపారలు సిండికేట్ గా ఏర్పడి అక్రమాలకు పాల్పడుతున్నారని, మద్యం వ్యాపారులే బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నారని వారిని నియంత్రించాలని దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య మాట్లాడుతూ బెల్ట్ షాపు నిర్వాహకులు మరింత అధిక ధరలకు మద్యాన్ని



విక్రయిస్తూ మద్యం ప్రియులను దోచుకుంటున్నారు. మద్యం షాపులు ఊరు చివరలో ఏర్పాటు చేయడంతో బెల్ట్ షాపులకు డిమాండ్ పెరిగింది. బ్రిడ్జి సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ కూనవరం రోడ్డు వరకు ఉన్న జాతీయ రహదారులు వెంబడి పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయి. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తాం

## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జోగ రాంబాబు

**ఆళ్లపల్లి జూన్ 21 ( మనం న్యూస్):** మర్కోడు ఆశ్రమ పాఠశాల లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు,




ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై నాగేశ్వరరావు లు పూల మాల సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు మాట్లాడు తూ జయశంకర్ విద్యారంగంలో చేసిన సేవలు మరువలేనివని ఆయన చూపిన ఉద్యమ స్ఫూర్తి తో పెడరేషన్ ముందు కు వెళ్తుందని, వారు ఆశించినట్లు తెలంగాణ ప్రజల కు పౌర స్వేచ్ఛ, ఆర్థిక స్వాతంత్ర్యం, సమానత్వం కోసం నిరంతరం పోరాటాన్ని కొన సాగిస్తామని, పేద వర్గాలకు ఉచిత విద్య, వైద్యం అందే వరకు ఉద్యమిస్తా మని తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో కొమరం. రాంబాబు, యర్రయ్య, బి, కిషన్ ,ప్రసాదరావు, కల్తీ వసంత రావు, జోగయ్య, అశోక్, కొమరం వసంత రావు, వీరన్న,తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఐపీపీబీ మెగా మేళా

**పినపాక,జూన్ 21(మనం న్యూస్ ) :** మణుగూరు సబ్ డివిజన్ ఆధ్వర్యంలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఐపిపిబి మెగా మేళాను పినపాక మండలం ఈ. బయ్యారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఐబీపీబీ



ఖాతాతో పాటు పోస్టల్ శాఖ ఏఐజి టాటా ఆధ్వర్యంలో 399 రూపాయలకే 10 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ ప్రమాద బీమా తో శాశ్వత వైకల్యం కలిగిన కూడా 10 లక్షల రూపాయల బీమా అందించబడుతుందని తెలిపారు. అలాగే హాస్పిటల్ ఖర్చులు సైతం అందిస్తారని తెలిపారు. ఈరోజు సాయంత్రం వరకు ఈ మేళా నిర్వహించబడుతుందని అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధార్ కార్డ్, తీసుకొని రావాలని ఐపీపీబీ మేనేజర్ జగదీష్, మెయిల్ ఓవర్ సీల్ సుధీర్, సత్య నారాయణ, పోస్టల్ సిబ్బంది తెలిపారు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగాడే నిర్వహణ

**ఎనపాక, జూన్ 21(మనం న్యూస్ ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుగినేపల్లి లో అంతర్జాతీయ యోగ డే ఘనంగా నిర్వహించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వీరన్న ఆధ్వర్యంలో



విద్యార్థులకు యోగాసనాలు నేర్పించారు. పాఠశాల హెడ్మాస్టర్ రవి మాట్లాడుతూ యోగా అనేది ఆత్మ, మనస్సు , శరీరం యొక్క ఐక్యత, ఆలోచనలు చర్యల కలయిక మొదలైన వివిధ అర్థాలను కలిగి ఉంటుందన్నారు.యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడిని తగ్గించడం, శారీరక , కండరాల బలాన్ని పెంపొందించడం, సమతుల్యతను కాపాడుకోవడం, శక్తిని మెరుగుపరచడం మొదలైన అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో , తెలుగు ఉపాధ్యాయులు ఎం.రాఘవులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై ఐటిడిఏ పిఓని కలిసిన ఎంపిపి

**ఆళ్లపల్లి, జూన్ 21 (మనం న్యూస్):** మండల పరిధిలోని పలు సమస్యలపై భద్రాచలం ఐటీడీఏ పీవో ను ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి బుధవారం కలవడం జరిగింది . ఈ సందర్భంగా టైలరింగ్ వైరు బుట్టల తయారీ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, రాయిగూడెం వెళ్లడానికి ఆళ్లపల్లి నుండి మార్గం లేకపోవడంతో బాటన



నగర్ రాయి గూడెం మధ్యలో గల వర్రెపై కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, నడిమిగూడెం రాఘవాపురం గ్రామ పంచాయతీలోని చీమల గుంపు, రాసమల్ల గట్ట గ్రామానికి కరెంటు సౌకర్యం కల్పించాలని, అధిక మొత్తంలో గిరి వికాస్ యూనిట్లు కేటాయించాలని, వ్యవసాయం చేసుకునే గిరిజన రైతులకు అసైన్మెంట్ సర్వే చేపట్టాలని, మండల వ్యాప్తంగా 15 పాఠశాలలకు మౌలిక సదుపాయాలు డుయల్ డెస్క్, టాయిలెట్, నీటి సౌకర్యం కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఆరు పడకలు మాత్రమే ఉన్నందున మరో ఆరు పడకల ఆసుపత్రి అవకాశం కల్పించాలని, పీహెచ్సీ నుండి ఆర్ అండ్ బి రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, మర్కోడు ఆరోగ్య ఉప కేంద్రంకు కరెంటు నీటి సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఐటిడిఏ పీవో సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారని తెలిపారు.

# జాయినింగ్ రిపోర్ట్ అందచేసిన భాగ్యలక్ష్మి

## – సిఎం చేతుల మీదుగా నాయబ్ తహసిల్దార్ గా ఉత్తర్వులు

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 21 (మనంప్రతినిధి) :** విధుల నిర్వహణలో హత్యగావించబడ్డ దివంగత ఫారెస్ట్ రేంజ్ అధికారి చలమల శ్రీనివాసరావు భార్య బండి భాగ్యలక్ష్మికి నాయబ్ తహసిల్దార్ గా రాష్ట్ర ప్రభుత్వం పదవీ ఉత్తర్వులను జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ అందచేశారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో నియామకపు ఉత్తర్వులు పొందిన భాగ్యలక్ష్మి జాయినింగ్ రిపోర్ట్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ కు అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బండి భాగ్యలక్ష్మి భర్త దివంగత చల్లమల్ల శ్రీనివాసరావు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విధి నిర్వహణలో హత్యకు



గురైయ్యారని చెప్పారు. హత్యకు గురైన శ్రీనివాసరావు భార్యకు గ్రూప్–2 సర్వీసెస్ కింద నాయబ్ తహశీల్దార్ కారుణ్య నియామకపు ప్రాతిపదికన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జోన్–4 లో రోస్టర్ పాయింట్ నెం. 14 (ఎస్ఇబిసి–సి) సంబంధిత నిబంధనల సడలింపులో డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా కింద ప్రత్యేక కేసుగా పరగణించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలనసరించి బండి భాగ్యలక్ష్మి జిల్లా కలెక్టర్ అనుదీప్ కు జాయినింగ్ రిపోర్ట్ అంద చేశారు.

# ఓటర్ల జాబితా విషయంలో బూత్ లెవెల్ అధికారులకు సహకరించండిః తహశీల్దార్ ప్రసాద్

**పినపాక, జూన్ 21(మనం న్యూస్ ):** అక్టోబర్ నెలలో కొత్త ఓటర్ల జాబితా ప్రచురితం కానున్నదని, ఈ విషయంలో ప్రస్తుత ఓటర్ల జాబితా ప్రకారం బూత్ లెవెల్ అధికారులందరికీ ఒక రిజిస్టర్ ను ఇచ్చి ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ ప్రసాద్ తెలియజేశారు. మండలం కేంద్రంలో గల తాసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ. సర్వే సమయంలో 1.10. 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు కొత్త ఓటు కల్పించుటకు అవకాశం కలదని తెలిపారు. ప్రస్తుత ఓటర్ల జాబితాలో ఏమైనా సవరణలకు ఫోటో మార్పు, ఇంటి పేరు, పేరు, తండ్రి పేరు, బంధుత్వము, లింగం ఇటువంటివి ఏవైనా మార్పులు చేయవలసిన యెడల సంబంధిత బూత్ లెవల్ అధికారి తగిన రుజువులకు సంబంధించిన పత్రాలు సమర్పిస్తూ ఫారం–8 ద్వారా దరఖాస్తు చేసుకొని అవకాశం కలదని తెలిపారు. సర్వే ప్రక్రియ నందు



మండల ప్రజలందరూ సంబంధిత బూతు లెవల్ అధికారులు అందరికీ సహకరించగలరన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ రాజారాం, ఆర్ఐలు ప్రసాద్, వీరభద్రం, వీఆర్ఏలు, బూత్ అధికారులు పాల్గొన్నారు

# మండలంలో ఘనంగా యోగా దినోత్సవం...

## యోగాసనాలు వేసిన సిఐ రాజగోపాల్, వైద్యాధికారి కారం మధు.

**కరకగూడెం జూన్ 21 ( మనం న్యూస్):** మండలంలో ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం వివిధ శాఖలలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. కరకగూడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ప్రపంచ యోగ దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ వైద్యాధికారి కారం మధు వైద్య సిబ్బంది యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా వైద్యాధికారి మధు మాట్లాడుతూ. యోగ ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో భాగం చేసుకోవాలని ఆయన తెలిపారు. యోగా చేయడం వలన మానసికృతం శారీరక ఉల్లాసం మన శరీరంపై పట్టు కలిగి ఉంటామని. వ్యాధుల నివారణలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. యోగాసనాలు ఒక్కొక్క రోగానికి ఒక్కొక్క ఆసనం ఉందని వాటిని సక్రమంగా చేస్తే ప్రజలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా జయశంకర్ వర్ధంతి వేడుకలు

**చర్ల, జూన్ 21(మనం న్యూస్ ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సోయం రాజారావు, మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణే ఊపిరిగా శ్వాస ఉన్నంత వరకు తెలంగాణ కోసం ఉద్యమించారని ఆయన సేవలను స్మరించుకున్నారు తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో కేసీఆర్కు వెన్నంటి ఉండి రాష్ట్ర సాధనలో భాగస్వాములయ్యారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన



కార్యదర్శి నక్కిన బోయిన శ్రీనివాస్ యాదవ్, అధికార ప్రతినిధి ఇరస వడ్ల రాము, బిసి సెల్ అధ్యక్షుడు దొడ్డి సూరిబాబు, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, ఉద్యమ నాయకుడు పటాన్ మహబూబ్, సీనియర్ నాయకులు తోటమల్ల రవి, అంకల శ్రీ నివాసరావు, కొంభతిని రాము, రామగిరి అరుణ్,తడికల చంద్రశేఖర్, మరియు పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి పంజా రాజు, పాల్గొనడం జరిగింది.

# మధిర రూరల్ నూతన పోలీస్ స్టేషన్ భవనం ప్రారంభం





**మధిర,జూన్21(మనం న్యూస్):** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించడం ద్వారా జిల్లాలో కేసులను వేగవంతంగా చేదించగలుగుతున్నామని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు.ఖమ్మం పోలీసు కమిషనరేట్ పరిధిలో నిర్మించిన మధిర రూరల్ పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని జెడ్పీ చైర్మన్ లింగల కమలరాజ్ తో కలసి పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఉన్న పోలీస్ స్టేషన్ల పరిస్థితులకు, ఇప్పుడు పోలీస్ స్టేషన్ల పరిస్థితులకు ఎంతో మార్పు వచ్చిందన్నారు.పోలీసు శాఖలలో చేపట్టిన అనేక సంస్కరణల ద్వారా ఆధునిక పద్ధతులలో క్లిష్టమైన కేసులను సైతం అనతికాలంలో చేధిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సైబర్ నేరాల మినహా సమాజాన్ని ప్రభావితం చేసే అన్ని రకాల నేరాలు క్రమంగా తగ్గుముఖం పట్టాయని పెర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలిసింగ్ ద్వారా ప్రజలతో కలిసి పని చేయడం, మెరుగైన సంబంధాలు ఏర్పర్చుకొని పారదర్శకంగా సేవలందిస్తూ సురక్షితమైన సామాజిక వాతావరణాన్ని ఏర్పాటు చేయడంలో ఇప్పటికే సత్ఫలితాలు సాధిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యత ఇచ్చిందని, మహిళల సమస్యలను పరిష్కరించడానికి, వారికి భద్రత కల్పించడానికి షీ టీమ్స్, భరోసా సెంటర్, ఉమెన్ హెల్ప్ డెస్క్ ,ఉమెన్ సేఫ్టీ వింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నూతన పోలీస్ స్టేషన్ భవనంలో ఫిర్యాదుల కౌంటర్, ప్రత్యేక రిసెప్షన్, మహిళలకు ప్రత్యేక కౌన్సిలింగ్ ప్రత్యేక గదులు నిర్మించారని తెలిపారు. విధులు నిర్వహించే కానిస్టేబుళ్లకు విశ్రాంతి గదులు, సువిశాలమైన ప్రాంగణం, పార్కింగ్ వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆనంతరం పోలీస్ స్టేషన్ అవరణలో మొక్కలు నాటారు.కార్యక్రమంలో ట్రైని ఏఎస్పీ అవినాష్ కుమార్, వైరా ఏసీపీ రహెమాన్ , సిఐ మురళి,మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్, ఎంపీపీ మెండెం లలిత, ఎస్సైలు సతీష్ కుమార్, శ్రీధర్, సురేష్, కవిత, నరేష్, మేడ ప్రసాద్, పాల్గొన్నారు.

# సర్వమత సమానత్వంతో దూసుకుపోతున్న రాష్ట్రం

## ఆది నుంచి అన్ని మతాలకూ సమ ప్రాధాన్యం : సండ్ర వెంకటవీరయ్య



**సత్తుపల్లి టౌన్, జూన్ 21 ( మనం న్యూస్ ):** నీలాద్రీశ్వర ఆలయంలో దశాబ్ది వేడుకలు, ఆధ్యాత్మిక దినోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు, మహన్యాసపూర్వక రుద్రాభిషేకాలు, పూర్ణాహుతి కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య . తెలంగాణ ప్రభుత్వం ఆది నుంచి అన్ని మతాలకూ సమ ప్రాధాన్యం ఇస్తూ లౌకిక స్ఫూర్తిని ప్రదర్శిస్తోందని, భిన్నత్వంలో ఏకత్వమే ఈ దేశానికి బలం అని నమ్మే ముఖ్యమంత్రి కేసీఆర్ ని, ఆ దిశగా అన్ని మతాల భక్తి, ఆధ్యాత్మిక క్షేత్రాల పురోగతికి చేయూతనిస్తున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు . తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పెనుబల్లి మండలం, నీలాద్రీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు, పూర్ణాహుతి కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి పూర్ణకుంభంతో మేళతాళాలతో ఆలయ కమిటీ సభ్యులు, మండల నాయకులు స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచరణతో స్వామి వారి ఆశీర్వాదం తీసుకొని దశాబ్ది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు అన్ని మతాలకు ప్రాధాన్యమిస్తూ పండగలకు ప్రత్యేక కానుకలు ధూప దీప నైవేద్యాలకు నిధులు అర్చకులకు వేతనాలు, అన్ని మతాల పండగలకు కానుకలను ఇస్తూ ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు , ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, నీలాద్రీశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు పసుమర్తి వెంకటేశ్వరరావు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, రెడ్డెం వీర మోహన్ రెడ్డి ,జెడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, సొసైటీ అధ్యక్షులు చింతనీప్పు సత్యనారాయణ, చెక్కిలాల లక్ష్మణరావు, అశోక్, లగడపాటి శ్రీను, గోదా చెన్నారావు, యడ్ల సుబ్బారావు, చీకటి అజిత్ , కొడిమెల్ల అప్పారావు, భద్రారెడ్డి, తన్నీరు కృష్ణయ్య, క్షత్రియ నాయక్, తుము శ్రీను, లక్ష్మణరావు, కోమటి ప్రసాద్, ఈఓ వెంకట రమణ తదితులున్నారు.

# నిరుపేదల ఆశలు నెరవేర్చిన ముఖ్యమంత్రి కేసీఆర్

## 49 మంది లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు పట్టాల పంపిణీ : సండ్ర



**సత్తుపల్లి జూన్ 21(మనం న్యూస్):** నిరుపేదల ఆశలు ఆశయాలు నెరవేర్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ రే అని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు, సత్తుపల్లి పట్టణ పరిధిలోని స్థానిక వేంసూర్ రోడ్డు నందు డబల్ బెడ్రూమ్ ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, రెండుల రెండు కోట్ల 49 లక్షల వ్యయంతో, 49 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిరుపేదల ఆశలు ఆశయాలకు అనుకూలంగా పనిచేసిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని లబ్ధిదారులు మీకు మంచి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, రాబోయే రోజుల్లో సొంత స్థలాలలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ టి శ్రీనివాసరావు, ఎంపీడీవో సుభాషిని, మున్సిపల్ కమిషనర్ కె సుజాత, ఆర్ ఐ జానిమీయ, నరేష్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, తడికమళ్ళ ప్రకాష్ రావు, అద్దంకి అనిల్, నడ్డి ఆనందరావు, చాంద్ బాషా, పలువురు వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ముఖ్యమంత్రి : రాందాస్ నాయక్



**వైరా టౌన్, జూన్ 21(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాల పేరుతో తన పార్టీ పేరు కోసం ప్రజా దాన్ని దుర్వినియోగం చేస్తు రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రజా దాన్ని విచ్చలవిడిగా ప్రజా వేతిరేక విధానాలను కండిస్తూ నిరసన కార్యక్రమాలు దిష్టి బొమ్మ దహన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు రాందాస్ నాయక్ పిలుపిచ్చారు ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, పోదిల హరినాథ్,వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు,బొర్రా గోవిందారావు, పొట్లపల్లి శ్రీను, పాలేటి నరసింహారావు,కన్నెగంటి నగేష్,గుగులోత్ రాము,చిచ్చ జాని, పఠాన్ ఆయుబ్ ఖాన్, షేక్ షకీల్,తోటకూర గోపి,తోటకూర వీరబాబు,బ్రహ్మారాసి హనుమంతరావు,కొనరనేని కిరణ్, షేక్ అఫ్జల్,పొన్నం పుల్లారావు,దంతాల శ్రీను, బబ్లూ,షేక్ జాని తదితరులు పాల్గొన్నారు

# పబ్బతి కృష్ణ ఆలయ అభివృద్ధికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం





**మధిర,జూన్21(మనం న్యూస్) :** మదిర వినాయక టెంపుల్ నిర్మాణం బాధ్యులు , ప్రప్రధమ చైర్మన్ గా పనిచేసిన పబ్బతి శ్రీనివాసరావు, ఈశ్వరమ్మ గార్ల జ్ఞాపకార్థం, రామాలయం చైర్మన్ పల్లెపోతు ప్రసాదరావు ఆధ్వర్యంలో వారి కుమారుడు పబ్బతి కృష్ణ, వరలక్ష్మి మనవడు మనవరాలు శివకుమార్ సాహితి వారు ఆలయ అభివృద్ధి నిమిత్తం 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆలయ చైర్మన్ బాణాల శంకరాచారికి అందించారు. వీరు అందించిన ఆర్థిక సహాయంతో ఆలయం నందు మౌలిక వసతులైన మోటారు, ట్యాంకు, పైపు లైనుకు ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ మరియు పాలక మండలి తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని అందించిన పబ్బతి కృష్ణ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

# ప్రతిరోజు యోగా చేయడం సంపూర్ణ ఆరోగ్యం




**తిరుమలయపాలెం, జూన్ 21 (మనం న్యూస్) :** ప్రతి ఒక్కరు ప్రతిరోజు యోగ చేయడంతో సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవితం ఉంటుందని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు తెలిపారు జూన్ 21 తొమ్మిదవ యోగ డే సందర్భంగా బుధవారం పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఖమ్మం ఆరట్స్ లివింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులు అధ్యాపక సిబ్బంది యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయటం వల్ల మానసిక ఒత్తిడిని తగ్గించవచ్చని దీర్ఘకాలిక వ్యాధులైనటువంటి మోకాలు నడుము నొప్పులు శ్వాస సంబంధిత వ్యాధులను తగ్గించుకోవచ్చని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ తెలంగాణ కోఆర్డినేటర్ వెంకట్ గురూజీ తెల్లాకుల నాగేశ్వరరావు వెంకటరెడ్డి కోటేశ్వరరావు శాంతి మేడం కళాశాల కోఆర్డినేటర్ టి నారాయణ ఎన్ఎస్ఎస్ యూనిట్ అధ్యాపకులు బి రామయ్య తదితరులు పాల్గొన్నారు

# గంగమ్మ తల్లి దేవస్థానం వైస్ చైర్మన్ గా చెన్ను వెంకటరమణ



**కూసుమంచి, జూన్ 21, ( మనం న్యూస్ ) :**కూసుమంచి మండల కేంద్రంలో గల గంగమ్మ తల్లి దేవస్థానం వైస్ చైర్మన్ గా కూసుమంచి గ్రామానికి చెందిన చెన్ను వెంకటరమణ ఎన్నికైనారు ,ఇప్పటికే గ్రామంలో అనేక ప్రజాసేవ కార్యక్రమాలు చేస్తున్న వెంకటరమణ ,గంగమ్మ తల్లి దేవస్థానం వైస్ చైర్మన్ కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ,ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ, దేవస్థానం అభివృద్ధి కోసం నా శక్తివంచన లేకుండా మంచి పరిపాలన అందిస్తానని, ప్రజలకు సేవ చేస్తానని, దేవస్థాన అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు.

# నాడు బీళ్లు.. నేడు పచ్చటి పైరులు

- పంటల సాగులో నాడు 12.. నేడు నెం1 స్థానం
- ప్రజా హితమే నా ధ్యేయం
- కేసీఆర్ పాలన దక్షతలో రాష్ట్ర సుభిక్షం
- ప్రజా ఆశీర్వాదమే కొండంత బలం
- ఎవరెన్ని చేసినా గెలుపు నాదే
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**మరిపెడ, జూన్ 21(మనం న్యూస్):** నాటి పాలకుల హయాంలో తెలంగాణ ప్రాంతం కరువు కాటకాలతో విలవిల్లాడింది.. సాగునీరు లేక భూము బీళ్లు పడ్డాయని, రాష్ట్రం సిద్ధించాక సీఎం కేసీఆర్ హయాంలో నేడు ఎటు చూసిన పచ్చటి పంటపొలాలు, ధాన్యం రాశులతో కలకల లాడుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. తొమ్మిదేళ్ల క్రితం తెలంగాణ ప్రాంతాన్ని.. నేటి తెలంగాణ రాష్ట్రాన్ని పోల్చి చూడండి అభివృద్ధి మీకే కనబడుతుందన్నారు. నాడు కరెంటు కోసం విలవిల్లాడాం.. నేడు 24గంటలు కరెంటు నిరంతరాయంగా ఇస్తున్నామన్నారు. బుధవారం ఆయన ఎల్లారిగూడెం, బీచ్ రాజ్ పల్లి, జర్పుల తండా, ఉల్లేపల్లి గ్రామపంచాయతీల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. తొలుత బీచ్ రాజ్ పల్లి అభయాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ వర్షాకాలంలో సకాలంలో వానలు కురియాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా ఎల్లారిగూడెంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు రామడుగు అచ్యుతరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున్న స్వాగత కార్యక్రమాలు చేపట్టారు. డప్పు వాయిద్యాలు, సంప్రాదాయ నృత్యాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. అనంతరం జర్పుల తండాలో పల్లె ప్రకృతి వనాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. అనంతరం ఎర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తొమ్మిదేళ్ల క్రితం తెలంగాణ ఎండిన ప్రాంతంగా అన్ని రంగాల్లో వెనుకబాటు తనంతో కుంగిపోయిందని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ అతి తక్కువ కాలంలోనే ప్రపంచాన్నే ఆకర్షించే స్థాయికి అభివృద్ధి చేసుకున్నామన్నారు. పంటల సాగులో నాడు 12వ స్థానంలో ఉన్న తెలంగాణ నేడు దేశంలోనే నెం1 ఉందని, ఇందంతా తమ ప్రభుత్వ గొప్పతనమే అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో కూడా ఇలాంటి అభివృద్ధి జరగలేదని, ఇంతలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం మరొకటి లేదన్నారు. ఇక ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా తనను ఏమి చేయలేరని, ప్రజా బలం తన వెంట ఉన్నంత కాలం తనదే విజయమన్నారు. తాను అందించిన సంక్షేమాలు పొందిన ప్రతి ఒక్కరు ఓటు వేస్తే ప్రతి పక్షానికి డిపాజిట్ కూడా రాదని, అంతలా నియోజకవర్గ ప్రజలకు సేవ చేశానన్నారు. ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటూ సేవ చేసే భాగ్యం కలగటం, ప్రజలు నమ్మి గెలిపించటం తన అదృష్టం అన్నారు. తనపై ఎన్ని కుట్రలు పన్నినా భయపడే వాడిని కాదని, ఇతర పార్టీల ఆటలు తనవద్ద సాగవన్నారు. ఎవరెన్ని చేసినా గిరిజన ప్రజానీకానికి అండగా ఉంటూ వారి కష్టాలు తీర్చటమే తన లక్ష్యమన్నారు. ప్రతిపక్షాల ఆటలు తన నియోజకవర్గంలో సాగవని అభివృద్ధి చేసిన తనకే ప్రజా బలం ఉందని తెలిపారు. ప్రజలు అపోహలు నమ్మి మోసపోవద్దని అభివృద్ధికి కేరాఫ్ అయిన బీఆర్ఎస్ కే పట్టం కట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం ఎంత వివక్ష చూపినా.. నేడు సొంత వనరులను వినియోగించు ప్రపంచ స్థాయి కంపెనీలను ఆకర్షిస్తోందన్నారు. తద్వారా రాష్టానికి పెట్టుబడులు రావటమే కాకుండా, యువతకు సైతం ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. నాటి భాగ్యనగరానికి నేటి హైదరాబాద్ కు తేడా గమనిస్తే అభివృద్ధి మనం ప్రపంచ స్థాయికి ఎదినట్టు అర్థమవుతుందన్నారు. ఇది ప్రపంచ స్థాయి దిగ్గజాలు సైతం గుర్తించి, హైదరాబాద్ ను దేశానికే రెండో రాజధానిగా మార్చాలని చెప్పే స్థాయికి రాష్ట్రాన్ని మార్చిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా రైతులకు ఉచిత కరెంటు, రైతు బంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, స్త్రీనిధి రుణాలు, దళిత బంధు, కల్యాణలక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ వంటి సంక్షేమాలను కొనసాగిస్తున్నామన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం సంపద సృష్టిస్తూ అభివృద్ధిని పెంచూతూ దేశానికే తలమానికంగా నిలిచేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. ప్రజల అభ్యున్నతి కోసం చేసే సంక్షేమాలే తమని గెలుపు వైపు నడిపిస్తాయన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజల విజ్ఞప్తుల మేరకు పలు డిమాండ్లను పరిశీలించి పూర్తి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ యువ నేత రవిచంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ చాపల యాదగిరిరెడ్డి, జిల్లా నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, ఆయూబ్ పాషా, ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జడ్పీటీసీ శారద రవీందర్, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు రఘు, మండల ఉపాధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ముఖేష్, గోపాల్ రావు, మండల పద్మశాలి సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచులు నాతి కృష్ణ, చిర్రబోయిన ప్రభాకర్, నవత్ వీరమల్లు, ఎంపిటిసి జ్యోతి రామ్మూర్తి, పార్టీ అధ్యక్షులు జర్పుల బిక్కు, చిన్న వెంకన్న, లూనవత్ భద్రు, తహసిల్దార్ పిల్లి రాంప్రసాద్, ఎంపీడీవో కే ధన్సింగ్, ఎంపీ ఓ పూర్ణచంద్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ విష్ణువర్ధన్, మిషన్ భగీరథ ఏ ఈ రాకేష్, విద్యుత్ ఏఈ పావని, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మనం మహబూబాబాద్

# సికిల్ సెల్ వ్యాధిని ఎదుర్కొనేందుకు పక్కా ప్రణాళిక : కలెక్టర్



**మహబూబాబాద్, జూన్ 21(మనం ప్రతినిధి):** సికిల్ సెల్ వ్యాధి జన్యు పరమైనదని పారపర్యంగా వస్తున్న వాటిని ఎదుర్కునేందుకు పక్క ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు.బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశం మందిరంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో సికిల్ సెల్ వ్యాధిని నిరోధించడంపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... జాతీయస్థాయిలో చేపడుతున్న ఈ సికిల్ సెల్స్ కార్యక్రమం త్వరలో మొదలుపెట్ట నున్నందున ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు జిల్లాలో సికిల్ సెల్స్ వల్ల గార్ల, బయ్యారం, గూడూరు, గంగారం, కొత్తగూడ మండలాలలో ప్రభావం ఎక్కువగా ఉన్నందున పక్కా ప్రణాళికతో ముందుకు పోవాలన్నారు. జిల్లాలో 0-40 సంవత్సరం ల లోపు గిరిజన ప్రజలకు పరీక్షలు నిర్వహించాలన్నారు.సికిల్ సెల్స్ ప్రభావం గిరిజన ప్రాంతాలలో నే ఎక్కువగా ఉన్నందున వైద్యులు గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో తాసిల్దార్ ప్రజాప్రతినిధులు పాల్గొంటూ ప్రతి ఒక్క విద్యార్థికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (అబా) కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైమరీ స్కూల్స్లో 100% ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు.గుర్తించిన విద్యార్థులకు తగినట్లుగా బృందాలు కూడా ఏర్పాటు చేసుకోవాలని ప్రతిరోజు 200 మందికి రక్తహీనత పరీక్షలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.మండల స్థాయిలో అధికారులతో కోఆర్డినేషన్ పెంచుకోవాలన్నారు. మండల స్థాయిలో ఎంఈఓ అధికారులు తప్పనిసరిగా పాల్గొన్నారు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు విద్యార్థిని విద్యార్థుల వాస్తవ నివేదికను రూపొందిస్తూ వ్యాధి నిర్ధారణకు చేపట్టవలసిన కార్యక్రమాలపై సిబ్బందికి అవగాహన పరచాలన్నారు.ఈ ముందస్తు అవగాహన సమావేశంలో జిల్లా వైద్యశాఖ అధికారి హరీష్ రాజు మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు కొమరయ్య రమేష్ విద్యాశాఖ అధికారి రామారావు మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి ఉప వైద్యాధికారులు అంబరీష మురళీధర్ ఎం సి హెచ్ డాక్టర్ బిందు శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు ఒలంపిక్స్ లో రాణించేలా సాధన చేయాలి : కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, జూన్ 21(మనం ప్రతినిధి):** క్రీడాకారులు ఒలంపిక్ క్రీడల్లో రాణించేలా క్రీడల్లో సాధన చేయాలని దేశానికి రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె శశాంక, మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. బుధవారం ఒలంపిక్ డే రన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో విద్యార్థులు యువకులు, క్రీడాకారులు, వాకర్స్, వ్యాయామ ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని నిత్యం సమపాళ్లలో తీసుకుంటూ వ్యాయామం చేస్తూ ప్రత్యేకించి విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉండేలా వారి వారి జీవనశైలి మెరుగుపరుచుకోవాలని వారు సూచించారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కల్పిస్తున్న అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ఉత్తమ క్రీడాకారులుగా రాణించి జాతీయ, అంతర్జాతీయ, ఒలంపిక్ క్రీడల్లో కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చేలా ప్రతి క్రీడాకారుడు వారి వారి క్రీడల్లో సాధన చేయాలని అందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని వారన్నారు. నిత్యజీవితంలో వ్యాయామం అనేది ప్రధాన భూమిక పోషిస్తోందని, ప్రతి వ్యక్తి వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వాతావరణ మార్పుల వల్ల రోజు రోజుకి ప్రతి వ్యక్తిలో శక్తి క్షీణిస్తున్నట్లు గమనిస్తున్నామని తిరిగి ఆ శక్తిని సాధించేందుకు పోషకాహారాన్ని తీసుకోవడమే మార్గమని అందుకోసమే అంతర్జాతీయ స్థాయిలో ఒలంపిక్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి వ్యక్తి వ్యక్తిగత వ్యాయామం అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించిన నాడే ఒలంపిక్ డే రన్ కి సార్థకత ఉంటుందని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక జండా ఊపి రన్ ప్రారంభించిన అనంతరం ఒలంపిక్ టార్చితో ఎమ్మెల్యే శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ శశాంక ఎన్టీఆర్ స్టేడియం నుండి ఒలంపిక్ రన్ మొదలుపెట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డి వై ఎస్ ఓ అనిల్ కుమార్, ఒలంపిక్ డే రన్ కార్యక్రమం కన్వీనర్ చాంప్లానాయక్, కో-కన్వీనర్ కల్లూరి ప్రభాకర్ రావు, క్రీడా సంఘాల బాధ్యులు వెలిశాల కుమారస్వామి, మద్ది వెంకటరెడ్డి, రాగం వీరభద్రం, శివ, వర్మ ,గోగుల రామకృష్ణ, ఇమామ్ పాషా,పుష్పలీల, అవారి శ్రీను, పద్మావతి, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ ఓ జ్యోతి, మాజీ కేజీఎఫ్ సెక్రటరీ శంకర్ నాయక్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు వద్దెబోయిన శ్రీనివాస్, మహంకాళి వెంకటేశ్వర్లు, ప్రవీణ్, జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు, గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, మా అసోసియేషన్ బాధ్యులు మందు రఘు, కాళోజి, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ల సభ్యులు, పలువురు క్రీడాకారులు, గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జీవిత బీమా చెక్కు అందజేత

**మరిపెడ, జూన్ 21(మనం న్యూస్):** ఎ ౦ రి ె ఎ డ మండలంలోని వీరారం గ్రామానికి చెందిన కొప్పుల మణెమ్మ ఇటీవల చనిపోగా ఆమె సంబంధించి తపాల బీమా పాలసీ చెక్కును



నామినీ కొప్పుల.నాగరాజుకు సర్పంచ్ అజ్మీర పద్మ హరినాయక్, తపాల శాఖ సిబ్బంది చేతుల మీదుగా బుధవారం అందించారు. కొప్పుల మణెమ్మ 4ఏళ్ల క్రితం వీరారం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో గ్రామీణ తపాలా జీవిత బీమా పాలసీ తీసుకోగా ఆమె మరణానతరంరం మరణ దావా చెక్కు రూ.76920ను అందించినట్లు తపాల మహబూబాబాద్ తపాల శాఖ సహాయ పర్యవేక్షకుడు ఎల్ సైదానాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల లింగయ్య, ఉప సర్పంచ్ అజ్మీర జిక్కి నారాయణ, ఎం.పి.టి.సి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మామిడాల మునేష్, తపాల శాఖ సిబ్బంది జాటోత్ యాకూబ్ నాయక్, ఎస్పీఎం బానోతు సుధాకర్, పీఏ ఎస్.కే యాకూబ్, బీపీఎం, వీరారం బీవో జి.సుధాకర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ వర్ధంతి

**పెద్దవంగర, జూన్ 21, (మనం న్యూస్ :** తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పాలకుర్తి దేవస్థాన చైర్మన్ రామచంద్రయ్య శర్మ అన్నారు, బుధవారం



రోజున మండల కేంద్రంలో ఎమ్ఆర్ సి భవనం నందు ప్రొఫేసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు,తెలంగాణ రాష్ట్ర సాధనకు విద్యార్థి దశ నుండే ఉద్యమాలలలో చురుకుగా పాల్గొని ప్రజలను చైతన్య పరిచిన మహనీయుడని అన్నారు. తహసీల్దార్ రమేష్ బాబు మాట్లాడుతు జయశంకర్ సార్ అకుంఠిత దీక్ష పలితంగానే తెలంగాణ సాధ్యమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి,బోగోజు భద్రయ్య చారి, ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు కవిరాజు, శ్రీనివాస్, వెంకన్న, సువర్ణ, శ్రీధర్, యాకన్నా, విజయ్, సంతోష్ నిరంజన్, పంచాయతీ కార్యదర్శి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయురాలు శిరీష

**పెద్దవంగర, జూన్ 21, (మనం న్యూస్):** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిన్న (మంగళవారం) సాయంత్రం మహబూబాబాద్ లోని బాలాజీ గార్డెన్స్ లో జరిగిన విద్యాదినోత్సవం వేడుకలలో పాఠశాల మరియు విధార్థుల అభివృద్ధి కొరకు కృషి



చేస్తున్న బొమ్మకల్లు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న శ్రీమతి పూసల శిరీషకు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా జిల్లా కలెక్టర్ శశాంక, శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్,జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు, ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ తనను ఉత్తమ ఉపాధ్యాయురాలుగా గుర్తించినందుకు మండల,జిల్లా విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసారు,ఈ అవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగిందని,విద్యార్థుల సర్వతోముకాభివృద్దే ధ్యేయంగా అంకితభావంతో విధులు నిర్వర్తిస్తానని అన్నారు,ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు చిక్కాల సతీష్, ఉపాధ్యాయులు జనార్ధన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యోగ దినోత్సవ వేడుకల్లో బిజెపి నాయకులు

**పెద్దవంగర, జూన్ 21, (మనం న్యూస్) :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బిజెపి నాయకులు పాల్గొన్నారు, బుధవారం రోజున మండలం లోని బిజెపి పార్టీ కార్యాలయం నందు యోగా దినోత్సవం సందర్భంగా యోగాసనాలు,




వ్యాయామం చేశారు, ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా యోగా దినోత్సవం జరుపుకోవడం కేవలం నరేంద్ర మోడీ కృషి వల్లనే సాధ్యమైందని, యోగాతో ప్రతి ఒక్కరూ మానసిక ఉల్లాసాన్ని పొందుతారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్, వడ్డేకొత్తపల్లి ఎంపీటీసీ సాయిని ఝాన్సీ రవి, నాయకులు తలారి సోమయ్య, జలగం ఆనంద్, కతకట్కోజ్ భాస్కర్, కోట కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కారాదు...

**మహబూబాబాద్, జూన్ 21 (మనం ప్రతినిధి):** యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.బుధవారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి యువతకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు తీసుకునే చర్యలను సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల వినియోగంపై కమిటీని ఏర్పాటు చేస్తూ కమిటీ చైర్మన్గా కలెక్టర్ కన్వీనర్ గా జిల్లా ఎస్పీ మిగతా ఐదుగురు కమిటీ సభ్యులు గా ఆర్డీవో డ్రగ్ ఇన్స్పెక్టర్ విద్యాశాఖ అధికారి వ్యవసాయ శాఖ అధికారి కోర్టు నుంచి ఒకరు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎక్సైజ్ శాఖ అధికారి రైల్వే శాఖ నుండి ఒకరు కమిటీలో ఉండి పర్యవేక్షిస్తారన్నారు .జిల్లాల వారీగా ప్రస్తుత పరిస్థితులను సమీక్షిస్తూ జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ (ఎన్సిఓఆర్డి) కి అందజేస్తు కూలంకషంగా చర్చించిన అనంతరం డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాల్సి ఉంటుందని అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.ఆరోగ్యం, విద్య, పోలీసు, వ్యవసాయం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కూడిన కమిటీ సమర్థవంతంగా



సమన్వయం చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న మాదకద్రవ్యాలకు సంబంధించిన వస్తువుల విక్రయాలపై నిఘా పెట్టాలని, అక్రమ రవాణా, వ్యసనం సంబంధించిన వాటిపై దృష్టి పెట్టాలన్నారు.యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలు విస్తృత పరచాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో ఉండాలని, మాదకద్రవ్యాల వ్యాప్తికి వ్యతిరేకంగా కార్యక్రమాల రూపొందించి కళాశాలల్లో పాఠశాలల్లో ప్రదర్శింపచేయాలన్నారు. ఈ సమావేశంలో అదరపు కలెక్టర్ డేవిడ్ ఆర్డీవో రమేష్ డీఈవో రామారావు వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్ సి సెక్షన్ అధికారి నాగ భవాని తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపురంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కందాల

### ఘనస్వాగతం పలికిన గ్రామస్తులు

**నేలకొండపల్లి, జూన్ 21(మనం న్యూస్) :** మండలంలోని సదాశివాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన వైకుంఠదామం, అంగన్వాడీ కేంద్రం, ఎస్సి కమ్యూనిటి నూతన భవనాలను పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే కందాలకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఖి౩ పంక్షన్ హల్, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల సర్వతో అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నారన్నారు. ప్రజల అవసరాల మేరకు రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ



కార్యక్రమంలో సర్పంచ్ ఏతాకుల లక్ష్మి, ఎంపీటీసీ బాబురావు, ఏతాకుల భాస్కర్, చిర్రా ముక్కంటి, తిరుపతిరావు, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జ రమ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతికుమారి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, నంబూరి సత్యనారాయణ, శ్రీనివాసరావు, నాగుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సిపిఎం సానుభూతిపరురాలు వీరమ్మ మృతి

### పార్టీకి తీరని లోటు : నున్నా

**నేలకొండపల్లి, జూన్ 21(మనం న్యూస్) :** సిపిఐ(ఎం) సానుభూతిపరురాలు గోగినేని వీరమ్మ(102)మరణం పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని



గువ్వలగూడెం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు గోగినేని వెంకయ్య మాతృమూర్తి గోగినేని వీరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆమెకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. బుధవారం వీరమ్మ కుటుంబాన్ని ఆయన పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోగినేని వీరమ్మ కుటుంబమంతా పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో గ్రామంలో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఆమె కుమారులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుతం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, నాయకులు వై విక్రం, మాదినేని రమేష్, భూక్య వీరభద్రం, గొడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, గోగినేని వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## కూరపాటి వేణు చిత్రపటానికి ఎంఎల్ఏ నివాళి

**కూసుమంచి, జూన్ 21, ( మనం న్యూస్ )** :కూసుమంచి మండల కేంద్రం విజయరామ పంక్షన్ హాల్లో ప్రముఖ వ్యాపారవేత్త కూరపాటి వేణు దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై,ఆయన చిత్ర పట్టానికి పూలువేసి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పాలేరు ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఇంటూరు శేఖర్ , టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.